RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి126 పేజీలు 04 సోమవారం20అక్టోబర్2025




# రైతు రాజు కావాలంటే మీరు నిజాయితీ ఉండాలి.

## సర్వేయర్లు కు లైసెన్స్‌ల పంపిణీ

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో రైతులకు అండగా ఉంటూ వారికి సంబంధించిన భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాల్సిన గురుతరమైన బాధ్యత లైసెన్స్ పొందిన సర్వేయర్లపై ఉందని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చెప్పారు. లైసెన్స్ పొందిన సర్వేయర్లు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలనిపిలుపునిచ్చారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో లైసెన్స్ సర్వేయర్లుగా శిక్షణ పొందిన అభ్యర్థులకు లైసెన్స్‌ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ,మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలవాలి. రైతు రాజు కావాలంటే మీరు చేసే పనుల్లో నిజాయితీ ఉండాలి. రైతుకు అన్యాయం చేస్తే మన కుటుంబ సభ్యులకు అన్యాయం చేసినట్టే. మీరంతా కష్టపడితే తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరొస్తుంది. ఆ గురుతరమైన బాధ్యత మీ భుజస్కందాలపై పెట్టి గ్రామాలకు, తండాలకు పంపిస్తున్నాం. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన 1 కోటి 60 లక్షల ఎకరాల భూములు యజమానుల వద్ద ఉంది. 140 సంవత్సరాలుగా వివిధ చట్టాలు అమలులోకి వచ్చినప్పటికీ సమస్యలు ఇంకా పరిష్కారం లభించలేదు. సరిహద్దుల విషయంలో ఏ రైతు కూడా పరిష్కారం కాకుండా ఇబ్బంది పడొద్దని మిమ్మల్ని నియమించడం జరిగింది.



# కమీషన్ల కోసం మంత్రుల కొట్లాట

మన సాక్షి గొంతుక డెస్క్ కాంట్రాక్టులు, బిల్లులు మొదలుకొని అన్ని పనుల్లో కమీషన్ల కోసమే మంత్రులు కొట్లాడు కుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వంపై ఎన్ని ఆరోపణలు వచ్చినా సమాధానం చెప్పాల్సిన మంత్రులు, ముఖ్యమంత్రి దాట వేత ధోరణి అవలంభిస్తున్నారని మండిపడ్డారు.



# 10 వేల కొత్త ఎంబీబీఎస్ సీట్లకు ఆమోదం

మన సాక్షి గొంతుక డెస్క్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను 10,650 కొత్త ఎంబీబీఎస్ సీట్లకు జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) ఆమోదం తెలిపింది.దేశంలో వైద్య విద్యను విస్తృతంగా అందుబాటులోకి తెచ్చే చర్యల్లో భాగంగా ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. కొత్తగా 41 వైద్య కళాశాలలకు కూడా ఎన్ఎంసీ అనుమతి ఇచ్చింది. దీంతో దేశంలో వైద్య విద్యా సంస్థల సంఖ్య 816కు చేరుకుంది.



# ప్రతీ ఇంట్లో ఒక పారిశ్రామిక వేత్త ఉండాలి

మన సాక్షి గొంతుక డెస్క్ సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రతీ ఇంటిలో ఒక పారిశ్రామిక వేత్త ఉండాలి. ఏపీ ఇక ఏఐగా మారాలి. విశాఖలో ఏర్పాటు కానున్న గూగుల్ డేటా సెంటర్ వల్ల ఇతర దేశాలకు సేవలు అందుతాయి. 2027 డిసెంబర్ కు పోలవరం ప్రాజెక్టుకు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. పీ4 అనుసంధానం ద్వారా పేదలకు చేయూత ఇచ్చి జీవన ప్రమాణాలను పెంచుతాం. 2047 నాటికి భారత్ ప్రపంచంలో నెంబర్ వన్ గా మారుతుంది. అందులో స్వర్ణాంధ్ర కూడా అగ్రస్థానంలో ఉంటుంది.



# ప్రతి రాష్ట్రంలో బీఎస్పీ ఒంటరిగానే పోటీ

ప్రజా గొంతుక డెస్క్ బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) జాతీయాధ్యక్షురాలు మాయావతి ఓ సంచలన నిర్ణయం తీసుకున్నారు. లక్నోలో ఆదివారం(అక్టోబర్ 19) నాడు పార్టీ నాయకులతో ఆమె నిర్వహించిన కీలక సమావేశంలో మాట్లాడుతూ..ఇకపై ప్రతి రాష్ట్రంలోనూ బీఎస్పీ ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కీలక సమావేశంలో దేశంలోని పలు రాష్ట్రాలు హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా, ఢిల్లీ, ఛత్తీస్‌గఢ్, కేరళ నాయకులు పాల్గొన్నారు. ఈ సందరభంగా మాయావతి పార్టీ నాయకులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి నుంచి బీఎస్పీ ప్రతి రాష్ట్రంలోనూ ఓ కూటమిలో చేరకుండా ఒంటరిగానే పోటీ చేస్తుందన్నారు.



# నక్సల్స్ రహిత జిల్లాలకు మహర్దశ

మన సాక్షి గొంతుక డెస్క్ నక్సలిజం నిర్మూలనలో కొత్త మైలురాయిని చేరుకున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రకటించారు. నక్సల్స్ కారణంగా ఆ ప్రాంతాల్లో రోడ్లు, పాఠశాలలు, ఆసుపత్రుల నిర్మాణానికి కూడా నోచుకోలేదని ఆయన చెప్పారు. నక్సల్స్ రహిత జిల్లాలుగా మారడంతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్రం చర్యలు చేపట్టిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.



## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేసిన సుధీర్ రెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 19, (మనసాక్షి గొంతుక):స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన మారపాక రవి, మారపాక అన్వేష్, పండుగ రాజు, ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి ఆదివారం మృతుల కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి ఐదువేల చొప్పున ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సాటి మనిషికి సహాయం చేయడంలోని ఆనందం మరెందులోను లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎడమ కట్టమల్లు, మారపాక రాములు, మార్క శ్రీనివాస్, పండుగ బద్రి, మారపాక శ్రీనివాస్, ఎడమ గట్టయ్య, బర్మ మల్లేష్, గుండె యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## పాదయాత్రగా శబరిమలై కి బయలుదేరిన స్వాములకి..

### శుభాకాంక్షలు తెలియజేసిన బూర్గుల నవీన్ కుమార్

(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నవీన్ కుమార్, మాట్లాడుతూ.... గ్రామంలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాముల పడిపూజ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న నవీన్ కుమార్ అనంతరం అయ్యప్ప స్వాములు మాల ధరించిన స్వాములు పాదయాత్ర నా పెద్దపులి నాగారం నుండి శబరిమలై యాత్రకు బయలుదేరడం జరిగింది.. యాత్రకు బయలుదేరిన స్వాములల్లో.. అమీర్పేట రవి స్వామి, ఆయిాల సాయి సందీప్, సాయి, శ్రీను, స్వాములు పాదయాత్రగా బయలుదేరిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 19, (మనసాక్షి గొంతుక):రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఐకెపి సెంటర్ల లోనే ధాన్యం కొనుగోల్లు జరపాలని మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి అన్నారు. ఆదివారం చిల్పూర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలని, దళారుల వద్దకు వెళ్లి నష్ట పోవద్దని అన్నారు. మొదటి గ్రేడ్ రకం ధాన్యానికి రూ. 2389, రెండవ గ్రేడ్ ధాన్యానికి రూ. 2369 ల మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతో పాటే ఒక క్వింటాలు రూ. 500 బోనస్ వారం రోజుల్లోనే జమ కానున్నాయని అన్నారు. రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని రైతు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, మాజీ ఎంపిపి సరిత బాలరాజు, ఊరడి రాజు, ఏదునూరి రవీందర్, కంకటి నరేందర్, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు

### తెలియజేసిన పసుపులేటి వినోద్ కుమార్



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 19 హైదరాబాద్ ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినపుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెపుతోంది. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. దీప మాలికల శోభతో వెలుగొందే గృహాంగణాలు, ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం నూతన వస్త్రాల రెపరెపలు పిండివంటల ఘుమఘుమలు, బాణసంచా చప్పుళ్ళు ఈ దివ్య దీపావళి సోయగాలు. ఈ పండుగ ప్రతియేటా ఆశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. దీపాల పండుగకు ముందు రోజు ఆశ్వయుజ బహుళ చతుర్దశి. దీన్ని నరక చతుర్దశి జరుపుకుంటారు నరకాసురుని పీడ విరగడైందన్న సంతోషంతో ఆ మరుసటి రోజు ప్రజలు సంబరాలు జరుపుకుంటారు. ఈ సంబరాలు జరుపుకునే రోజు అమవాస్య కావడంతో చీకటిని పారద్రోలుతూ ప్రజల దీపాలతో తోరణాలు వెలిగించి బాణాసంచా కాల్చి వేడుక చేసుకున్నారు. కాలక్రమంలో అదే దీపావళి పర్వదినంగా మారింది అని పసుపులేటి వినోద్ తెలియజేశారు.

## బీసీలకు ద్రోహం చేస్తున్న బిజెపి మంత్రులు నైతిక బాధ్యత వహించాలి...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 19 హైదరాబాద్ బీసీ బిల్లును షెడ్యూలు తొమ్మిదిలో చేర్చకుండా బీసీలకు ద్రోహం చేసిన బిజెపి పార్టీకి చెందిన రాష్ట్ర మంత్రులు రాజ్యసభ సభ్యులు తక్షణమే నైతిక బాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాలళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారుఆదివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో బిసి హక్కుల సాధన సమితి కార్యాలయంలో బీసీ ముఖ్య తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ ...... ఈనెల 18 జరిగిన బీసీ బందులో బిజెపి పార్టీ పాల్గొనడం హాస్యాస్పదంగా ఉన్నదని నిజానికి బీసీలకు ద్రోహం చేసిన వాళ్లే బీసీ బందుకు మద్దతు ఇవ్వడం ఒకింత ఆశ్చర్యానికి గురి చేసిందని దొంగే...దొంగ దొంగ అన్నట్టుగా ఉందే తప్ప బిజెపి వారి చర్య ఎవరు సమర్థించరు అని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా బిజెపి వారు షెడ్యూల్ తొమ్మిదిలో బీసీ బిల్లులు చేర్చాలని అంతకంటే గత్యంతరం లేదని తెలంగాణ వ్యాప్తంగా అస్తిత్వ ఉద్యమాలు ఊపొందుకున్నాయని ఇవాళ్ళ బీసీలకు ప్రధాన శత్రువు బీజేపీ బిఆర్ఎస్ అని వారికి రానున్న సార్వత్రిక ఎన్నికల్లోను త్వరలో జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోను బీసీలు తగు రీతిలో బుద్ధి చెపుతారని బిజెపి మరియు బిఆర్ఎస్ పార్టీలు అగ్రవర్ణాల వారికి జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీలకు టికెట్ ఇచ్చిందని బీసీ అభ్యర్థి గెలిపించవలసిన బాధ్యత ప్రతి బీసీ పైన ఉన్నది.అని ఆయన అన్నారు. ఈనెల 18 తేదిన తెలంగాణ బిసి బందులో పాల్గొన్న యావన్మంది ప్రజానీకానికి వ్యాపార వర్గాలకు ఉద్యోగ వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు ఈ సమావేశం లో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను, సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమట్రాజు వెంకట్, దీకొండ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కాంగ్రెస్ తోనే: లక్ష్మారెడ్డి



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పార్టీ కార్యాలయంలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.....బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిస్తే... ఢిల్లీ బీజేపీ నాయకత్వం అడ్డుకుంటుందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆరోపించారు.ఈరోజు తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో లేమూరు గ్రామం నుంచి బీఆర్ఎస్ కు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ లో చేరారు.వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని... కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేఎల్ఆర్.ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పిస్తే... బీజేపీ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు.గ్రామాల్లో బీజేపీ నాయకులు తిరిగితే బీసీ రిజర్వేషన్లపై నిలదీయాలని లక్ష్మారెడ్డి ఆయా సంఘాలను కోరారు.కందుకూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రెడ్డి, గులివి పద్మా జంగయ్య, ఢిల్లీ శ్రీధర్ ఆధ్వర్యంలో హస్తం గూటికి చేరారు బీఆర్ఎస్ నాయకులు.బీఆర్ఎస్ నుంచి సీనియర్ నాయకులు డప్పు పోచయ్య, యాచారం జంగయ్య, ముచ్చర్ల శ్యామ్ కుమార్, గంగరి గణేష్, చిన్నగల యాదగిరి, మంచాల ప్రశాంత్ సహా కాంగ్రెస్ లో చేరారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల నాయకులు బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ వైఎస్ ఛైర్మన్ చాకలి యాదయ్య, ప్రభాకర్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో



మన సాక్షి గొంతుక గోదావరిఖని అంతర్గాం మండలం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకుర్ తన చేతుల మీదుగా అంతర్గాం మండలానికి చెందిన పలురు నాయకులు మరియు కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టలో చేరారు అంతర్గాం మండల అధ్యక్షులు హనుమాన్ రెడ్డి సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి నూకరాజు నాగరాజు పెండ్యాలమహేష్ సంతోష్ మరియు గ్రామాల అధ్యక్షుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు అంతర్గాం మండలం తిరుపతి నాయక్ గారి నేతృత్వంలో 30 మంది కార్యకర్తలు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై, కాంగ్రెస్ పార్టీకి తమ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ వారికి కండువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూమనం అందరం కలిసికట్టుగా పనిచేస్తే రామగుండం నియోజకవర్గం మరియు అంతర్గాం



మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది. పార్టీ బలోపేతం కోసం మీ అందరూ కృషి చేయాలి," అని తెలిపారు.పార్టీలో చేరిన ముఖ్యులు:అంతర్గాం విలేజ్ గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ ధారవేణి సంతోష్, నియోజకవర్గ బిఆర్ఎస్ వి ప్రధాన కార్యదర్శి తమ్మనవేని మణికుమార్,నాయకు లు వరప్రసాద్ అజయ్ ప్రవీణ్ శంకర్ నవీన్ కుమార్ అజయ్ గోపు శ్రీనివాస్ అఖిల్ ముక్తష్ వెంకట సాయి మరియు టిటిఎస్ అంతరగాం నుండి బొంతు రఘు బీజేపీ టౌన్ అధ్యక్షులు వైకుంఠం శివ శ్రీనివాస్ సారయ్య.. బ్రాహ్మపల్లి నుండి నవీన్ అరవింద్ సాయికుమార్ అక్షయ్ రాజ్ కుమార్ వంశీ డి రాజ్ కుమార్ సృక్షిత్.. లతో పాటు వారి అనుచరులు పెద్ద సంఖ్యలో ఈరోజు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టలో చేరారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హనుమాన్ రెడ్డి, భునోత్ తిరుపతి నాయక్,కంపెల్లి సంతోష్, ఎన్ఎస్ యు ఐ మండల ప్రెసిడెంట్ ప్రశాంత్, అంతర్గం ప్రాంత ప్రముఖ నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు..




## శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తుక్కుగూడ

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 19:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శోభా డెంటల్ %డ% ఇంప్లాంట్ సెంటర్ ను ప్రారంభించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.

చిరుతిండ్లు, చాకెట్లతో చిన్నారులకు దంత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని... వాటిపై అవగాహన కల్పించాలని దంత వైద్యులకు సూచించారు.ఫ్యూచర్ సిటీ సహా ఓఆర్ఆర్, ఫ్యాబ్ సిటీ వల్ల తుక్కుగూడ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని కేఎల్ఆర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నామ స్మరణ



జగిత్యాల జిల్లా అక్టోబర్ 19 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రంలో ఆదివారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నామ స్మరణ కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమనికి ముఖ్యతిథులు నెమరు గొమ్ముల ధర్మారావు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసినటువంటి భారత రాజ్యాంగం వల్ల బడుగు బలహీన వర్గాల కొరకు న్యాయపోరాటం చేసిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ బీ.సీ ల రిజర్వేషన్ ఇవ్వడానికి, బీసీలను లెక్కించడానికి బీసీల కొరకు ఒక కమిషన్ ద్వారా ఎస్సీ, ఎస్టీల మాదిరిగా రిజర్వేషన్ ఇవ్వడానికి అలనాటి ప్రభుత్వంలో నెహ్రూ ససేమీరా ఒప్పుకోకపోతే అంబేద్కర్ తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటే ఒక మాల మాదిగలకే కాదు అన్ని అన్ని వర్గాల కొరకు పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంపల్లి హనుమడ్లు, ప్రధానోపాధ్యాయులు, కొండ తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ మారం రాజశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జేరిపోతుల కొమరయ్య భోజనపు శ్రీనివాస్, చెవులమద్ది గంగాధర్, తడగొండ విజయ్, గొల్లపల్లి రాజకుమార్, మద్దూరి నవీన్, బోనగిరి వెంకటేష్, చిట్యాల దుబ్బయ్య, జంగిలి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బిసి రాజ్యాధికారం కోసం ఉద్యమాలు చేద్దాం ఎగ్గిడి సత్తయ్య .



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 18:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని... బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండ ఆంజనేయులు మాట్లాడుతూ.....తెలంగాణలో 42% రిజర్వేషన్ల సాధన కోసం అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో మండల కేంద్రాల్లో బంద్ జోరుగా కొనసాగింది. వివిధ వ్యాపార, విద్యా సంస్థలు, పాటించాయి. శనివారం మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండ ఆంజనేయులు అధ్యక్షతన,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రాజకీయ పార్టీల నాయకులు,కుల సంఘాల నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి,శ్రీశైలం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 67% ఉన్న బీసీ జాతికి న్యాయం చేయడానికి 42% రిజర్వేషన్లపై అగ్రకులలు అడ్డుకుంటున్నార అని ఆరోపించారు. చట్టవిరుద్ధమైన అడ్డంకులను అధిగమించి పోరాటం కొనసాగిస్తామని, ప్రతి బీసీ విజయానికి ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ బంద్ విజయవంతం కాగా, 42% రిజర్వేషన్ల సాధనకు రాజకీయ-సామాజిక మద్దతు మరింత బలం చేకూరింది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి ఆమోదం మరియు న్యాయపరమైన క్లారిటీ కోసం బిల్లు పెండింగ్‌లో ఉన్నా, రాజకీయ వర్గాలు, సామాజిక సంఘాలు బీసీ రిజర్వేషన్ల కోసం ఘనంగా పోరాటం కొనసాగిస్తాయని భావిస్తున్నమన్నారు. ఈ నేపథ్యంలో బీసీ సంఘాలు, రాజకీయ నాయకులు 42% రిజర్వేషన్లు సాధించే వరకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు పూర్తి స్థాయి ఉద్యమం చేస్తామని ప్రకటించారు.ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. అయితే ఇక్కడ కూడా ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. 50 శాతం రిజర్వేన్లతోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసిందని. ఏమైనా మెరిట్స్ ఉంటే హైకోర్టులో వాదనలు వినిపించుకోవచ్చని సూచించిందన్నారు.ఫలితంగా రిజర్వేషన్ల పెంపు అంశం మరింత సంక్లిష్టంగా మారిందని తాజాపరిణామాలపై బీసీ సంఘాలు తీవ్ర స్థాయిలో ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ జీవోపై హైకోర్టు స్టేఇవ్వడంతో పాటు సుప్రీంకోర్టు కూడా ప్రభుత్వ పిటిషన్ పక్కన పెట్టడంతో బీసీ సంఘాలు తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తోంది.ఇందులో భాగంగా 135 బసీ కుల సంఘాలు, 35 బీసీ సంఘాల మద్దతు తెలుపుతూ రాష్ట్ర బంద్కు పిలుపునిచ్చాయి. బీసీలంతా కలిసి బంద్ విజయవంతం అలాగే ఈ బంద్ అన్ని పార్టీల మద్దతును కోరడంతో అన్ని పార్టీలు మద్దతును ప్రకటించాయని అన్నారు. వ్యాపార, వాణిజ్య, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించి సహకరించడంతోబీసీ సంఘాలు, సంపూర్ణంగా మద్దతు తెలిపివిజయవంతం చేశారని తెలిపారు.రాజ్యాంగ సవరణ ద్వారానేబీసీ రిజర్వేషన్ల అంశాన్ని తేల్చాలని డిమాండ్ చేశారు. ఎస్ టి ఎస్ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ, కాకి దశరథ ,అచ్చన్న పాండు, ఎడ్ల బాబురావు మన్నే జయేందర్, రామ్ చందర్ శ్రీనివాస్, బుట్టి బాలరాజ్ నిమ్మ అంజిరెడ్డి,గౌర ప్రభాకర్, సరికొండ మల్లేష్, పాండు, జగన్ అమరేందర్ ఆంజనేయులు వెంకటేష్ గౌడ్ రవి జంగయ్య,రవి గౌడ్,మల్లేష్,ప్రశాంత్, తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# శ్రీ శోభ డెంటల్ ఇంప్లిమెంట్ సెంటర్ ను ప్రారంభించిన శ్రీరాములు అందెల




(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ శోభ డెంటల్ %డ% ఇంప్లిమెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , మాజీ కౌన్సిలర్లు రాజామోని రాజు ముదిరాజ్, జాపాల సుధాకర్, బోధ యాదగిరి రెడ్డి, మాజీ సర్పంచులు చంద్రయ్య గౌడ్, రఘుపతి గౌడ్, శ్రీశైలం గౌడ్, శ్రీనివాస్ యాదవ్, బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, బిజెపి నాయకులు ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూర్ మండల డిజిటల్ మీడియా జర్నలిస్టుల కమిటీ ఎన్నిక...

### ఏకగ్రీవంగా ఎన్నికైన మహంకాళి.వెంకటేశ్వర్లు...

మన సాక్షి గొంతుక /తొర్రూరు అక్టోబర్ 19. తోరూర్ మండల డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమావేశ%శీ% ఆదివారం స్థానిక విశ్రాంతి భవనంలో నిర్వహించగా ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షులు వెల్తూరి పూర్ణచందర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో తొర్రూరు మండల డిజిటల్ మీడియా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా మహంకాళి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శిగా వేర్పుల మహేష్,కోశాధికారిగా ధరావత్ రాజేందర్, ఉపాధ్యక్షులు పొన్నోజు యశ్వంత్, సహాయ కార్యదర్శి పొడకంటి శేఖర్, కార్యవర్గ సభ్యులు పబ్బోజు భరత్ కుమార్,మంగళపల్లి నాగరాజు,పున్నం సారయ్య,కొండ్లె ఉమేష్,ఎండి బషీర్, అరురి రవి,కుంభం మహేష్ కుమార్ గౌడ్ లను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో ఎండి రహీం, రాయిశెట్టి ఉపేందర్, కే.శ్రీకాంత్,మడిపెద్ది కార్తీక్,పల్లె దేవేందర్,ఎం శ్రీనివాస్,ఎర్పుల రమేష్,కే.రమేష్,జే.వాసు, టి.హరీష్,ఓ.సైదులు,వి.మహేందర్, రాపోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బోనకల్ లో పత్తి చేను పరిశీలిస్తున్న ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మాదినేని


మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ఈ సంవత్సరం అధిక వర్షాల వలన పత్తి సాగుచేసిన రైతులకు దిగుబడి సరిగా రాకపోవడం వలన,పండిన కొద్ది పంటకు ప్రభుత్వం సరైన ధర ప్రకటించకపోవడం వలన ఈ సంవత్సరం పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మాదినేని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బోనకల్ లో రావినూతల గ్రామానికి చెందిన దుద్దుకూరి మోహన్ రావు పత్తి చేనును ఆయన ఆదివారం సిపిఎం బృందంతో కలసి పరిశీలించారు.మోహన్ రావు అనే రైతు నాలుగు ఎకరాల భూమిని ఎకరానికి 20000 కౌలు చెల్లించి,ఎకరానికి 50వేల రూపాయలు ఖర్చు చేసి పత్తి సాగు చేశాడని తీవ్ర వర్షా భావాల వలన ఎకరానికి నాలుగు క్వింటాలు మాత్రమే దిగుబడి రావటం వలన రైతు తీవ్రంగా నష్టపోయాడని ఇది ఒక్క మోహన్ రావు అనే రైతుకి జరిగిన నష్టం కాదని ఖమ్మం జిల్లా పత్తి రైతులందరి పరిస్థితి ఇలాగే ఉందని ప్రభుత్వం వెంటనే స్పందించి పత్తి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ రైతు సంఘం కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు,కిలారు సురేష్,బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత,తెల్లాకుల శ్రీనివాసరావు,దొండపాటి సత్యనారాయణ,కూచిపూడి మురళి,గుగులోతు పంతు నాయక్,గుగులోతు నరేష్,కుక్కల కోటేశ్వరరావు,ఉప్పర శ్రీను, బత్తినేని రాంబాబు,కొమ్మినేని పురుషోత్తం,చేపూరి వెంకటేశ్వర్లు, బూర్గుల అప్పాచారి,వై కృష్ణ,రైతు దుద్దుకూరి మోహన్ రావు పాల్గొన్నారు.

# పేరుకు పెద్ద గ్రామపంచాయతీ కానీ స్మశానానికి దారి లేదు

### సుబ్లేడు మాల సంగస్తులకు స్మశాన వాటిక కు దారేది అని అడుగుతున్న 120 గడపల ప్రజలు..




తిరుమలాయపాలెం అక్టోబర్19// మన సాక్షి గొంతుక న్యూస్//తిరుమలయపాలెం మండల పరిధిలోని ఒకప్పుడు ఆదర్శ గ్రామంగా పేరు సంపాదించిన సుబ్లేడు గ్రామ పంచాయతీలోని ఎస్సీ మాల కాలనీ ఎప్పుడు ప్రజల నిర్లక్ష్యం,అధికారుల అలసత్వం,నాయకులు,నిర్వాహకులు ,అనే మూడు కత్తులతో చేరిపోతుంది. పేరుకు పెద్ద గ్రామ పంచాయతీ కానీ పంచాయతీలోని మాల పెల్లి స్మశానవాడి వెళ్లే దారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు ఆధునిక సదుపాయాల పేరుతో పెద్ద ప్రాజెక్టులు వస్తుంటే మరోవైపు మరణించిన వారిని అంతక్రియల కోసం తీసుకువెళ్లే దారి లేకపోవడం గ్రామ ప్రజలను ఆవేదనగా మారింది. సుబ్లేడ్ గ్రామంలో 120 గడపల గల మాల ఎస్సీ కాలనీ ప్రజలకు ఎవరైనా మరణిస్తే వారినిస్మశాన వాటికకు తీసుకువెళ్లే దారిలో బండరాలతో నిండిన పొదల దారి మాత్రమే మిగిలింది.వర్షాకాలంలో బురదమయం, వేసవిలో దుమ్ము ఇలా సంవత్సరం పొడవునా ఇబ్బందులు తప్పడం లేదు. జీవించి ఉన్నప్పుడు పక్కన పెట్టారు, చనిపోయిన తర్వాత దారిని మరిచారు.... సుబ్లేడు గ్రామంలో "జీవించు ఉన్నప్పుడు ఒక పక్కన పెట్టారు, చనిపోయిన తర్వాత దారిని కట్టేశారు"అని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్మశానానికి వెళ్లేందుకు పెద్దలు మహిళలు చిన్నారులు కూడా పాదయాత్ర తప్ప మరో మార్గం లేని పరిస్థితి. ట్రాక్టర్ కూడా వెళ్లలేని మార్గం లో మృతదేహాలను మోసుకెళ్లి దుస్థితి ఇంకా కొనసాగుతూనే ఉంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఈ గ్రామము నుండి మంత్రుల స్థాయి.ఎమ్మెల్యే స్థాయి నాయకులు సర్పంచులు పార్టీ నాయకులు పుట్టిన గ్రామం ఇది. అదే కులానికి చెందిన సర్పంచులు నాయకులు ఉన్నారు.వస్తాయి నాయకులకు ఎన్నిసార్లు సమస్యను విన్నవించిన ఈ సమస్య మాత్రం మారలేదని గ్రామస్తులు వాపోతున్నారు." తరాలు మారాయి కానీ తలరాతలు మారలేదు..."తరాలు మారాయి కానీ తలరాతలు మారలేదని గ్రామ ప్రజలు వ్యాఖ్యలు ఇస్తున్నారు. ప్రతి ఎన్నికల్లో అభివృద్ధి హామీలు వినిపించిన వాస్తవంలో మాత్రం స్మశానదారివి వంటి ప్రాథమిక సమస్యలు కూడా పరిష్కారం కాని దుస్థితి కొనసాగుతుంది.సుబ్లేడ్ గ్రామంలో ఎస్సీ కాలనీ డిమాండ్...స్మశానవాటికకు పది అడుగుల వెడల్పుతో రహదారి నిర్మించాలి.పరిసర ప్రాంతాల శుభ్రత కార్యక్రమం చేపట్టాలి.స్మశానాని కి కంచే విద్యుత్ దీపాల ఏర్పాటు తక్షణమే చేయాలి. ప్రజలు శాంతంగా ఉన్నంతకాలం సమస్యల ఉన్నంతలో పడిపోతాయి కానీ ఇప్పుడు మాల ఎస్సీ కాలనీ ప్రజల ఆత్మ కోసం మళ్లీ మేల్కొంటున్నారు ఈసారి వారి డిమాండ్ ఒకటే మృతులకు గౌరవం ఇచ్చే దారి ఇవ్వండి. ఇది సుబ్లేడు గ్రామీణ వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని మాల పెల్లి తక్షణమే రహదారిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని రాజకీయ నాయకులను మాల కులస్తులు కోరుచున్నారు. ఇది ఒక గ్రామం సమస్య మాత్రమే కాదు గ్రామీణ వాస్తవాలో ప్రతిబింబం అధికారుల నిర్లక్ష్యం నాయకులు కలిసినప్పుడు ప్రజలు ఎంతగా నలుగుతారో చూపిస్తున్న సజీవ వృధా ఉదాహరణగా నిలుస్తుంద. మాల పెల్లి రహదారి ఇబ్బంది పడుతున్న సుబ్లేడు గ్రామం ఎస్సీ కాలనీ ప్రజలు స్మశాన వాటిక దారికి తక్షణమే రోడ్డు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని సుబ్బిలిటీ ఎస్సీ కాలనీ ప్రజలు వేడుకుంటున్నారు



## ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

మన సాక్షి గొంతుక :గంగాపూర్, చిన్నకోడూరు మండలం, అక్టోబర్ 19:తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య ఇటీవల మృతిచెందిన నేపథ్యంలో, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఈరోజు గంగాపూర్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన విజ్జయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి దుఃఖంలో భాగస్వామ్యులయ్యారు.పరామర్శ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, "ఎర్రోళ్ల విజ్జయ్య సమాజ సేవలో నిలిచిన వ్యక్తి. ఆయన మరణం పెద్ద నష్టం" అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి దశదినకర్మ కార్యక్రమం

మన సాక్షి గొంతుక.గంగాపూర్, చిన్నకోడూరు మండలం, అక్టోబర్ 19:తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య గారు ఇటీవల మృతిచెందిన నేపథ్యంలో, గంగాపూర్ గ్రామంలోని వారి నివాసంలో దశదినకర్మ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర హాజరై విజ్జయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.విజ్జయ్య అకాల మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, ఎర్రోళ్ల శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖులు పాల్గొని విజ్జయ్య గారిని స్మరించుకున్నారు. కార్యక్రమంలో షాద్‌నగర్ యువనాయకులు దినేష్ సాగర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు.



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 19:)రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టిఎస్ఎస్ఓ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ దీపావళి పండుగ సందర్భంగా.. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని అలాగే ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ.. ముఖ్యంగా దీపావళి పండుగ రోజున.. పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.. తల్లిదండ్రుల ఆధ్వర్యంలో పిల్లలకి టపాకాయలు పేల్చే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరారు.. మనం ఎన్నో చూస్తున్నాం.. దీపావళి పండుగ రోజు ఉదయం పూజతో మొదలుపెట్టుకొని.. తెల్లారి లేచి చూసే వరకల్లా.. ఎన్నో సంఘటనలు జరుగుతున్నట్టుగా చూస్తున్నాం కాబట్టి తల్లిదండ్రుల ఆధ్వర్యంలోనే తప్పనిసరి టపాసులు దగ్గరుండి చూడవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగిందిరాష్ట్ర ప్రజలతో పాటు.. జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక స్టార్ క్యాంపైనర్ గా మొగిలి సునీతా రావు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ను వెన్నంటి నడిపిస్తున్న అధ్యక్షురాలు సునీతారావును జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో స్టార్ కాంపైనర్ నియముంచడం యావత్ తెలంగాణా మహిళా కాంగ్రెస్ కు దక్కిన గౌరవంలా భావిస్తున్నామని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్ అన్నారు. తమని నిత్యం పార్టీ కార్యక్రమాల్లో తోడుగా నిలబడి నడిపిస్తున్న సునీతారావు కష్టాన్ని, క్రమ శిక్షణను గుర్తించి కల్పించిన ఈ గౌరవం ఎప్పటికీ నిలబెట్టుకుంటామని ఆమె తెలిపారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులను స్టార్ క్యాంపైనర్ గా పార్టీ నాయకత్వం నియమించిన నేపథ్యంలో ప్రతి మహిళా కాంగ్రెస్ కార్యకర్త, నాయకురాళ్లు రెట్టించిన ఉత్సాహంతో కదం తొక్కి పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థిని అఖండ మెజార్టీ తో గెలిపించే దిశగా పోరాడతామని శ్రీజ్యోతి భీమ్ భరత్ తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి మహిళకు రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి చేస్తున్న పథకాలను, వారికి ప్రభుత్వం గౌరవాన్ని వివరిస్తామని తెలిపారు. ఇప్పటికే మహిళా సాధికారికత దిశగా, మహిళా అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి మహిళకు అందించేందుకు చేసే కృషిని తెలియజేస్తున్నామని తెలిపారు. సునీతారావుకి స్టార్ క్యాంపెయినర్ అవకాశం కల్పించిన సిఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ నాయకత్వానికి శ్రీజ్యోతిభీమ్ భరత్ కృతజ్ఞతలు తెలిపారు.

## మండల ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు..



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 19:)రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ అసైన్డ్ భూమి సమితి కందుకూర్ మండల్ అధ్యక్షులు మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ దీపావళి పండుగ సందర్భంగా.. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని అలాగే ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ.. ముఖ్యంగా దీపావళి పండుగ రోజున.. పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.. తల్లిదండ్రుల ఆధ్వర్యంలో పిల్లలకి టపాకాయలు పేల్చే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరారు.. మనం ఎన్నో చూస్తున్నాం.. దీపావళి పండుగ రోజు ఉదయం పూజతో మొదలుపెట్టుకొని.. తెల్లారి లేచి చూసే వరకల్లా.. ఎన్నో సంఘటనలు జరుగుతున్నట్టుగా చూస్తున్నాం కాబట్టి తల్లిదండ్రుల ఆధ్వర్యంలోనే తప్పనిసరి టపాసులు దగ్గరుండి చూడవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగిందికందుకూరు మండల ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది తెలంగాణ అసైన్డ్ భూమి సమితి కందుకూర్ మండల్ అధ్యక్షులు మహేష్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



### కూరపాటి లక్ష్మమ్మకు పలువురు ఘన నివాళ్లు కుమారుడు విజయ్ ను

## పరామర్శించిన నేతలు

తిరుమలాయపాలెం అక్టోబర్ 19 //మన సాక్షి గొంతుక న్యూస్//పలు పత్రికలలో సుదీర్ఘకాలం పనిచేసి తిరుమలాయపాలెం ఆర్గాన్ రిపోర్టర్



గా విధులు నిర్వహిస్తున్న సుబ్లేడు గ్రామానికి చెందిన కురపాటి విజయ్ తల్లి అనారోగ్యంతో మృతి చెందగా స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న స్థానిక సుబ్లేడు గ్రామవాసి బీరోలు సొసైటీ చైర్మన్ రామ సహాయం నరేష్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇబ్రాయిల్ సిపిఐ జిల్లా నాయకులు మాజీ డిప్యూటీ కలెక్టర్ గులగట్టు ఎల్లయ్య, రిటైర్డ్ లెక్చరర్ కె.వి రత్నం సుబ్లేడు గ్రామం లోని ఆమె నివాసంలో మృతదేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు కుమారుడు జర్నలిస్ట్ విజయ్ ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆదివారం మధ్యాహ్నం జరిగిన లక్ష్మమ్మ అంత్యక్రియలలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూరపాటి విజయ్ తో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఒక దళిత కుటుంబంలో జన్మించిన ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని ఒక ఉన్నతమైన స్థానాన్ని స్థాపించారని కులమతాలకు అతీతంగా అందరి ప్రేమ అభిమానాలు సంపాదించిన విజయ్ కుమార్ కు మాతృ వి యోగం కలగడం విచారకరమని వారు తెలిపారు ఆమె భౌతికాంపై నివాళులర్పించిన పలువురు చిలక బత్తిని కనకయ్య మెంటం వెంకటేశ్వర్లు గండమల్ల సుందర్ బత్తుల వెంకటనారాయణ తిరుమలాయపాలెం స్థానిక జర్నలిస్టులు కుటుంబ సభ్యులు తదితరులు నివాళులర్పించారు.

# దేశానికి ఆదర్శంగా నిలవాలి

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్పాల ఉత్పత్తుల ద్వారా మధిర నియోజకవర్గం మహిళా సంఘాల సభ్యులు భారత దేశానికి ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మధిర నియోజకవర్గంలో ఇందిరా మహిళ డైయిరీ లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళా డైయిరీ తన చిరకాల వాంఛ అని, ఉమ్మడి రాష్ట్రంలో 2013 సంవత్సరంలో మధిర నియోజకవర్గంలోని 52,000 మహిళా సంఘాల సభ్యులకు రెండు గేదలు కొనివ్వాలని ఆరోజు భావించానన్నారు. అయితే అదే సమయంలో రాష్ట్ర విభజన జరగడం ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం పదేళ్లపాటు ఈ పథకాన్ని పట్టించుకోకపోవడంతో అమలు చేయలేకపోయామన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే మధిర నియోజకవర్గంలో మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో పాటు వారు సమాజంలో పోటీపడి బతకాలని ఈ పథకాన్ని అమలులోకి తీసుకురావడంతో తన చిరకాల వాంఛ నెరవేరింది అన్నారు. ప్రతి మహిళకు రెండు గేదెలను ఇవ్వడంతో పాటు వాటిని కాపాడడానికి వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని,గేదెలు ఉండటం కోసం కొట్టాలు మంజూరు చేయడంతో పాటు,సోలార్ ను కూడా మంజూరు చేస్తామన్నారు. రోజువారి కూలీలకు పనులకు వెళ్లే మహిళలు తాము గేదలు తీసుకుంటే వాటిని ఎవరు చూస్తారు గడ్డి ఎవరు వేస్తారు,దాన ఎవరు వేస్తారు అన్న భావన ఉండవచ్చని,అయితే అందుకోసం మీరు కూలి పనులకు వెళ్లినప్పటికిని గేదెలకు దానా గడ్డి సరఫరా చేయడం కోసం నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడం జరుగుతుందని,వారే వచ్చి సరఫరా చేసేలా ఏర్పాటు చేస్తామన్నారు.పాల ఉత్పత్తులను పెంచడం ద్వారా మదిర నియోజకవర్గ మహిళలు 1000 కోట్లు సంపాదించేలా చర్యలు తీసుకుంటామని ఈ విధంగా 5 ఏళ్లలో 5000 కోట్లు సంపాదించాలని ఆకాంక్షించారు. ఇందుకు రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గం లో ప్రాథమిక పునాది పడిందని అన్నారు.ఈ ఏడాది 20 వేల మంది మహిళలకు గేదలను పంపిణీ చేస్తామని వచ్చే ఏడాది మరో 20 వేల మందికి,ఆ తర్వాత మిగిలిన 20వేల మందికి గేదెలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ ఆర్ సన్యాసయ్య,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ కలెక్టర్ శ్రీజ, అదనపు కలెక్టర్ అజయ్ యాదవ్, గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మధిర మరియు మతికేపల్లి ఏఎంసీ చైర్మన్లు బండారు నరసింహారావు అంబటి వెంకటేశ్వర్లు,మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మధిర నియోజకవర్గ లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.







# నగర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని కార్పొరేషన్ ఏరియాఎవరు ఎన్ని కుట్రలు చేసినా అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకునేది లేదుకొత్తగా నిర్మించిన వ్యాపార సంస్థలను ప్రారంభించిన రామగుండం శాసనసభ్యులుఎం ఎస్ రాజ్ ఠాకూర్ గోదావరిఖని: రామగుండం నగర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. గోదావరిఖని బస్టాండ్ సమీపంలో ఇటీవల నిర్మించిన వ్యాపార సంస్థలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూగతంలో ఇబ్బడి మబ్బడిగా ఉన్న వ్యాపార సంస్థలను తొలగించి ప్రస్తుతం ప్రణాళిక బద్ధంగా వ్యాపార సంస్థలను ఏర్పాటు చేశామన్నారు. అభివృద్ధి విషయంలో ఎవరెన్నీ అడ్డంకులు వేసిన ఊరుకునేది లేదన్నారు. కూల్చి వేసే ముందు ప్రతి విషయంలోనూ ప్రభుత్వ అధికారులతో సంప్రదించి ప్రణాళిక బద్ధంగా నిర్ణయం తీసుకుని... అభివృద్ధి పనులు చేసుకుంటూ వచ్చానన్నారు. ఎవరిని బాధ పెట్టాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీకి నాయకులకు లేదని పేర్కొన్నారు. ఇక్కడున్న వ్యాపారులకు ప్రారంభంలో ఇబ్బందులు అయినప్పటికీ ప్రస్తుతం అభివృద్ధి కనిపిస్తుందని భవిష్యత్తు తరాలకు ఇది ఆదర్శంగా మారుతుందన్నారు. అంతేకాకుండా ప్రధాన పట్టణ ప్రధాన చౌరస్తాలో ప్రత్యేక వ్యాపార సముదాయాలు, ప్రత్యేక విశాలమైన రహదారులు, ఓల్డ్ అశోక్ వద్ద కాంప్లెక్స్, పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద ప్రత్యేక సముదాయం, ఫైవింక్లైన్ ఏరియా, తిలక్ నగర్ లో కాంప్లెక్స్ నిర్మాణాలను చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యాపారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభగల అధ్యక్షులు సోషల్ మీడియా తదితరులు ఉన్నారు

# విద్యపై రాజీ లేదు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను పరిశీలించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు.నిర్మాణంలో ఎక్కడ రాజీ పడవద్దని అధికారులకు ఉపముఖ్యమంత్రి సూచించారు.యంగ్ ఇండియా స్కూల్ ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో చర్చించిన ఉపముఖ్యమంత్రి.యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు.నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీ పడొద్దని చెప్పారు.నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను దగ్గరుండి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కూల్ కన్ స్ట్రక్షన్ ప్లాన్ ని పరిశీలన చేశారు.నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలిగి తిరుగుతూ అధికారులతో కలిసి పరిశీలన చేశారు.విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే ఒక అతిపెద్ద ఆస్తి అని చెప్పారు.తెలంగాణ బిడ్డలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టింది.విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడ రాజీ పడబోదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.



# పేద కళాకారినికి దక్కిన అరుదైన గౌరవం

తిరుమలాయపాలెం అక్టోబర్ 19 //మన సాక్షి గొంతుక న్యూస్//తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామానికి చెందిన జానపద కళాకారిని కొమ్ము రమాకు అరుదైన గౌరవం దక్కడంతో జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. చిన్నతనం నుంచే కలను మమకారంగా మార్చుకొని జానపద కళాకారిని గా జీవనాధారం తన ప్రతిభను ఇప్పుడు రాష్ట్రస్థాయిలో పేరు తెచ్చుకున్నారు.ఇటీవల కాలంలో.భాగ్యనగరం రామంతపూర్ డిడి యాదగిరి ఛానల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆటపాట కార్యక్రమం నిర్వహించడంతో. ఈ కార్యక్రమానికి .కొమ్ము రమ పాల్గొని అద్భుత ప్రదేశంతో మొదటి స్థానాన్ని సొంతం చేసుకున్నారు. గ్రామీణ జీవితంలోని జానపద సౌందర్యాన్ని ప్రతిబింబించే రమా పాటలు డప్పులు, నృత్యాలు, ప్రేక్షకులు మంత్ర ముగ్ధులు చేశాయి. పల్లెల సంస్కృతిని ప్రతిబింబిస్తూ భాషాభానితో మమేకమై ప్రజల మనసులను తాకిన ఈ కళాకారిని ప్రతిభకు న్యాయమూర్తులు కూడా ప్రశంసలు కురిపించారు. ఈ విజయానికి గుర్తింపుగా ఆదివారం ఖమ్మం నగరం లో తెలంగాణ రాష్ట్ర ఆర్టిఐ కమిషన్ పీవీ శ్రీనివాస్. ఆధ్వర్యంలో రమా కు ఘన సన్మానం జరిగింది. పూలమాలలు, శాలువలు కప్పి జిల్లాస్థాయి అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఈ సన్మాన కార్యక్రమం లో పాల్గొని ఘనంగా సన్మానించినారు.

ఇంతటి గొప్ప అవకాశం వచ్చినందుకు కొమ్ము రామ తన సంతోషం వ్యక్తం చేసింది.



# అయ్యప్ప స్వామి దేవాలయం ఉత్తర నక్షత్ర పర్వదిన సందర్భంగా

మన సాక్షి గొంతుక గోదావరిఖనిఫెర్టిలైజర్ సిటీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారము ఉదయము అభిషేకాలు పంచామృతాలతో అయ్యప్ప స్వామికి మూలవిరాట్ కు ఉత్తర నక్షత్ర పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ పూజారి కర్నే అశోక్ శర్మ వేద పండితులు ప్రతి నెలకు ఒకసారి అయ్యప్ప స్వామి ఉత్తర నక్షత్రం రోజు ప్రత్యేక పూజలు చేసి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం భిక్ష నిర్వహిస్తారు ప్రతినెల మెరుగు జంపయ్య స్వామి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతినెల పర్వదినం రోజు వారి కుటుంబ సమేతంగా బిక్ష దాత గురు స్వామి లక్ష్మీనారాయణ. అమ్మరాజు స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఉప్పరి రమణయ్య పల్లె శ్రీనివాస్ యాదవ్ ప్రణీత్ గోవర్ధన్ రెడ్డి అయ్యప్ప స్వాములు భిక్ష భక్తులు ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రభంజన్ రెడ్డి

# మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



తిరుమలాయపాలెం అక్టోబర్ 19 //మన సాక్షి గొంతుక న్యూస్//తిరుమలాయపాలెం మండల ప్రజానీకానికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మందాడి ఇజ్రాయిల్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దీపాల పండుగ అంధకారంపై వెలుగుని చెడుపై మేలు గెలిచిన సంకేతమని ఈ పర్వదినం ప్రతి ఇంటా ఆనందం సుఖశాంతులను నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐక్యతతో ఆనంద ఉత్సవాలతో ఈ పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పేదలు నిరుపేదలు స్త్రీలు పిల్లలు అందరికీ వెలుగులు పంచే దీపావళి పర్వదినం సామాజిక సమానత్వానికి ప్రతిగా నిలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని ప్రజలకు అభివృద్ధి ఆరోగ్యం సంతోషం కలగాలని కోరిన మందడి ఇజ్రాయిల్ ఈ సందర్భంగా ప్రజలతో స్వయంగా కలిసి దీపాలు వెలిగించి శుభాకాంక్షలు తెలియజేశారు

మన సాక్షి
గొంతుక
సోమవారం20అక్టోబర్2025

# కల్వకుర్తి ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



మన సాక్షి గొంతుక.కల్వకుర్తి : అంధకారాన్ని పారద్రోలే మహా పర్వదినమైన దీపావళి సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గం మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దీపావళి పండుగ ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, ఐక్యత అభివృద్ధి దీపాల వెలుగుల వలె విరజిల్లాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ప్రజలంతా ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో సమృద్ధిగా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నానన్నారు.కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో మరింత వెలుగులు నింపే దీపావళిగా ఈ పండుగ నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలసి పర్వదినాన్ని సురక్షితంగా, సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. పిల్లలు టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు

# దీపావళి శుభాకాంక్షలు

## తెలిపిన అన్నెపు ప్రభు ముదిరాజ్



రంగా రెడ్డి జిల్లా బ్యూరో. మన సాక్షి గొంతుకఅంధకారాన్ని పారద్రోలే మహా పర్వదినమైన దీపావళి సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు వారి కుటుంబ సభ్యులతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, తెలుగు మాట్లాడే ప్రజలందరికీ భవన నిర్మాణ కార్మికుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు ముదిరాజ్ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి, ఐక్యత, అభివృద్ధి వెలుగులు విరజిల్లాలని నా ఆకాంక్ష. కార్మిక కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, సమృద్ధిగా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నాను" అన్నారు.అలాగే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దిశగా ఈ దీపావళి మరిన్ని వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి పండుగను సురక్షితంగా, సంతోషంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రభు ముదిరాజ్ ఈ సందేశాన్ని ప్రత్యేకంగా భవన నిర్మాణ కార్మికులకు అంకితం చేస్తూ %-% "మన కార్మికుల శ్రమే సమాజానికి బలమైన పునాది. వారి జీవితాల్లో కూడా వెలుగులు నిండాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.

# మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి



తిరుమలాయపాలెం అక్టోబర్ 19 //మన సాక్షి గొంతుక న్యూస్// తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం గ్రామ ప్రజలందరికీ దీపావళి శు భాకాంక్షలు తెలియజేసిన మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి వివిధ పార్టీ నాయకులకు మాజీ ప్రజాప్రతినిధులకు కార్యకర్తలకు. సోదర సోదరీమణులకు.దీపావళి శుభాకాంక్షలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవెలుగుల పండుగ అయినా ఈ దీపావళి మీ జీవితంలో ఆనందం. శ్రేయస్సు. ప్రేమ. మరియు కొత్త ఆశలను తీసుకురావాలని కోరుకుంటున్నాను. ఈ పండుగ మీ మార్గాన్ని ప్రకాశవంతం చేయాలి. ఈ దీపావళి పండుగ మరింత బలం ఆనందం, ప్రేమను తీసుకురావాలని నేను మీకు హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను...!





### మా తులసి యూపీవీసి విండోస్ స్టీల్ ఇండస్ట్రీస్


# ప్రారంభోత్సవం కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంఅనుముల మండలం హాలియా లో ఇండస్ట్రీ నెలకోల్పోడం అభినందనీయ విషయం,ఇండస్ట్రీ లో లోకల్ వ్యక్తులకు ప్రాధాన్యత ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలినాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా పట్టణం లోని ఇబ్రహీంపేట స్టేజ్ వద్ద మా తులసి యూపీవీసి విండోస్ మరియు స్టీల్ ఇండస్ట్రీస్ నెలకోల్పోడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వారి ఆహ్వానమేరకు హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి మరియు ఏ.కె ఫౌండేషన్ చైర్మన్, హై కోర్ట్ న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి, అనిల్ కుమార్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేసినారు.ఆనంతరం కంపెనీ యాజమాన్యం ఇరువురిని శాలువతో సన్మానించినారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ హాలియా లో ఇండస్ట్రీ నెలకోల్పోడం అభినందనీయ విషయం అని ఇండస్ట్రీ లో లోకల్ వ్యక్తులకు ప్రాధాన్యత ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ఎండీ ఎమ్.చౌదరి,
హాలియా మున్సిపల్ మాజీ కో -ఆప్షన్ మెంబర్ చాపల సైదులు,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు వెంపటి శ్రీనువాస్,సీనియర్ నాయకులు కోట నాగిరెడ్డి, అవుదొడ్డి సాగర్ యాదవ్,వీరమళ్ళ వెంకటేశం,వంశీ కృష్ణ, అంకారం, మన్నెం కోటి, రావుల రాము యాదవ్,మోకారాల అనిల్, బొమ్మిశెట్టి రామలింగయ్య పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## తెలిపిన బొబ్బిలి మనోజ్ ముదిరాజ్



శంషాబాద్, అక్టోబర్ 19(మన సాక్షి గొంతుకఅంధకారాన్ని పారద్రోలే మహా పర్వదినమైన దీపావళి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు మాట్లాడే ప్రజలందరికీ శంషాబాద్ మున్సిపాలిటీ టౌన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి, ఐక్యత, అభివృద్ధి వెలుగులు విరజిల్లాలని నా ఆకాంక్ష. మన తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, ఐక్యతతో జీవించాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నాను అని పేర్కొన్నారు.అలాగే ఈ దీపావళి పండుగ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దిశగా మరిన్ని వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి పండుగను సురక్షితంగా, సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ముదిరాజ్ సమాజం ఐక్యత, అభివృద్ధి, సేవా స్ఫూర్తి పట్ల కట్టుబడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.మన సమాజం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం బలపడుతుంది. ప్రతి కుటుంబంలో వెలుగు నిండాలని ఈ దీపావళి సందర్భంగా ఆకాంక్షిస్తున్నాను, అని బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ తెలిపారు.